క్లుప్తంగా

మద్యం, నగదు తరలింపుపై నిఘా

పాలకొండ రూరల్: ఎన్నికల నేపథ్యంలో మద్యం, నగదు తరలింపును అడ్డుకునేందుకు నిఘా కట్టుదిట్టం చేసినట్లు సీఐ మీసాల చంద్రమౌళి తెలిపారు. స్థానికంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆదివారం ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వచ్చిపోయే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. చెక్‌పోస్ట్ సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మినరల్ వాటర్, ప్రథమ చికిత్స కిట్లను సమకూర్చారు. విధి నిర్వహణలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

దుర్గమ్మ సేవలో న్యాయమూర్తి



కోటదుర్గమ్మ దేవస్థానంలో పూజలు చేస్తున్న న్యాయమూర్తి కుటుంబ సభ్యులు

పాలకొండ రూరల్: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం కోటదుర్గమ్మను ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఎస్సీ, ఎస్టీ సెల్ న్యాయమూర్తి ఎస్.ఎం. ఫణికుమార్ ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ఈఓ మురళీకృష్ణ, ప్రధాన అర్చకుడు డి.లక్ష్మీప్రసాద్ శర్మ వారికి సాదర స్వాగతం పలికారు. దగ్గరుండి పూజా కార్యక్రమాలు చేయించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం విశిష్టతను వివరించారు. వారి వెంట డీఎస్పీ జీవీ కృష్ణారావు, సీఐ ఎం.చంద్రమౌళి, ఎస్సై ఎన్.ప్రశాంత్‌కుమార్ ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్

పాలకొండ: వీరఘట్టం పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరఘట్టం పట్టణానికి చెందిన పాలకొండ నియోజకవర్గ ఐటీడీపీ కో-ఆర్డినేటర్ జంపు చంద్రశేఖర్, గతంలో వీరఘట్టం జెడ్పీటీసీగా టీడీపీ తరఫున పోటీచేసిన జంపు సంధ్యారాణి, పంచాయతీ మాజీ మెంబర్ కళింగ జనతో పాటు మరో 30 కుటుంబాలకు చెందిన టీడీపీ మద్దతుదారులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారందరికీ పార్టీ సీనియర్ నాయకుడు పాలవలస రాజశేఖరం నివాసం వద్ద ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, అరుకు పార్లమెంట్ అభ్యర్థి తనూజరాణి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట

వీరఘట్టం: మండలంలోని రేగులపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్టా మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. యజ్ఞకర్త ఎస్.వి.ఎల్.ఎన్ శర్మయాజీ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోశ్చరణలతో స్వామి వారి విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేశారు. గ్రామానికి చెందిన సుమారు 300 మంది దంపతులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

పాలకొండ రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ నేతృత్వంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్యాంబాబ, అధ్యాపకులు, విద్యార్థులు సంయుక్తంగా వివిధ రకాల మొక్కలు నాటారు. నాటిన ప్రతీ మొక్కను సంరక్షించే బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలని కోరారు. అంతకుముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

60 లీటర్ల సారా పట్టివేత

సీతంపేట: మండలంలోని చిన్నబగ్గ పొలిమేరల్లో నిర్వహిస్తున్న సారా బట్టీలపై ఆదివారం పోలీసులు దాడి చేశారు. 60 లీటర్ల సారా పట్టుకున్నట్టు ఎస్సై జగదీష్‌నాయుడు తెలిపారు. అలాగే 180 లీటర్ల పులిసిన బెల్లం ఊటలు ధ్వంసం చేసినట్టు చెప్పారు. నిందితులు పరారీలో ఉన్నారన్నారు.

ప్రజలు సహకరించాలి

గరుగుబిల్లి: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలని స్థానిక ఎస్ఐ అమ్మన్నరావు అన్నారు. మండలంలోని ఉద్దవోలు గ్రామంలో శనివారం రాత్రి ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎన్నికల నియమాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. గొడవలకు, అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తం

పాలకొండ రూరల్: అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు అన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం వారోత్సవాలను ప్రారంభించారు. విధి నిర్వహణలో అసువులుబాసిన సిబ్బందికి నివాళులర్పించారు. వారం రోజుల పాటు వివిధ గ్రామాల్లో అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.



పాలకొండ: ఏలాం జంక్షన్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే కళావతి, తదితరులు



సీతంపేట: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎంపీ అభ్యర్థి తనూజరాణి, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి



పాలకొండ రూరల్: ఎం.సింగుపురంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



వీరఘట్టం: వీరఘట్టంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న ఉపాధ్యాయులు



భామిని: తాలాడలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దళిత సంఘ నాయకులు



జియ్యమ్మవలస: జియ్యమ్మవలసలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గంగునాయుడు



గుమ్మలక్ష్మీపురం: ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



భామిని: భామినిలో జైభీం భక్తిగీతాలు ఆలపిస్తున్న గురుకుల విద్యార్థినులు

బడుగుల ఆశాజ్యోతి అంబేడ్కర్



సీతంపేట: బస్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన నాయకులు, అధికారులు, పలు సంఘాల నేతలంతా అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతర ఆయన సేవలను కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ ఎంతగానో పాటుపడ్డారని, ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారా అట్టడుగు వర్గాలకు అన్నిరంగాల్లో అవకాశాలు కల్పించి, సమసమాజ స్థాపనకు కృషి చేశారన్నారు. ఆయన చూపిన సన్మార్గంలో యువత నడవాలని ఆకాంక్షించారు. -సాక్షి నెట్‌వర్క్



గుమ్మలక్ష్మీపురం: భద్రగిరి ఏపీటీడబ్ల్యూఆర్ గర్ల్స్ స్కూల్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



పాలకొండ రూరల్: చిన మంగళాపురంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదలు చేస్తున్న యువత

సీఎం జగన్‌తోనే సుభిక్ష పాలన

- వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి తనుజారాణి, ఎమ్మెల్యే కళావతి



ఎస్టీ కాలనీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి తనూజరాణి, ఎమ్మెల్యే కళావతి

సీతంపేట: రాష్ట్రంలో సంక్షేమ పాలన సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యమని, ఈ ఐదేళ్లలో విద్య, వైద్యం, వ్యవసాయం, ఇలా అన్నిరంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చి ఆయా రంగాల అభివృద్ధికి ఎంతగానో కృషిచేశారని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి శెట్టి తనూజరాణి, ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతి అన్నారు. సీతంపేటలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తమను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సీఎం జగన్‌మోహన్ రెడ్డి తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు పారదర్శక పాలన అందుతోందన్నారు. సంక్షేమ పథకాలు అర్హుల ఇంటి వద్దకే చేరుతున్నాయన్నారు. పేదల సంక్షేమాన్ని అడ్డుకునేందుకు చంద్రబాబు, అండ్ కో కుట్ర రాజకీయాలతో వాటిని అడ్డుకునేందుకు చూస్తున్నారని మండిపడ్డారు. ఏ ఇంటికి వెళ్లినా జగనన్న ఇస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని, తామంతా సంతోషంగా ఉన్నామని ప్రజలంతా చెపుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా జగనన్నకు మరోమారు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎంపీపీ బి.ఆదినారాయణ, వైస్ ఎంపీపీ కె.సరస్వతి, పార్టీ కన్వీనర్ జి.సుమిత్రారావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎస్.లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ మోహనరావు, స్థానిక సర్పంచ్ ఎ.కళావతి, ఎంపీటీసీ ఎస్.చంద్రశేఖర్, జి.పగడాలమ్మ, హరిబాబు, పార్టీ నాయకులు ఎస్.రాము, ప్రకాషరావు, ఎన్.కాంతారావు, బి.అప్పారావు, షోడంగ, ఎస్.కృష్ణ, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు పాలకొండ పట్టణంలో ప్రచారం

పాలకొండ: నియోజకవర్గ కేంద్రం పాలకొండ పట్టణంలో ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు వెలమల మన్మథరావు తెలిపారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు 20వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమువుతారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రచారంలో పాల్గొనాలని కోరారు.

కూటమిని పడగొడదాం.. విజయం సాధిద్దాం..

- వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి తనూజరాణి, ఎమ్మెల్యే కళావతి
- పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశం



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి తనూజరాణి

సీతంపేట: కూటమిని పడగొడదాం.. హ్యాట్రిక్ విజయం సాధిద్దామని వైఎస్సార్‌సీపీ అరుకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి, పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జగనన్న ఐదేళ్ల పాలనలో నవరత్న పథకాలను అమలు చేసి పేద ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపరిచారన్నారు. దొంగకు దొంగ తోడు అన్నట్టుగా మాయ కూటమి పేరుతో చంద్రబాబు మూడు జెండాలతో వస్తుంటే జగనన్న ఒకే జెండాతో ప్రజల అండదండలతో ముందుకు సాగుతున్నామన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే గిరిజన పల్లెలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. తాము ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని, నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ ఒక్కరూ గ్రామస్థాయిలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయించే బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.ఆదినారాయణ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎస్.లక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ సుమిత్రారావు, ఏఎంసీ చైర్మన్ మోహనరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎన్నికల సామగ్రికి పటిష్ట భద్రత

పాలకొండ రూరల్: సార్వత్రిక ఎన్నికలో భాగంగా పాలకొండలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌రూంకు ఎన్నికల సామగ్రి ఆదివారం చేరుకుంది. వాటిని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి నేతృత్వంలో అధికారులు భద్రపర్చారు. అరుకు పార్లమెంట్, పాలకొండ సెగ్మెంట్‌కు సంబంధించి 287 పోలింగ్ కేంద్రాలకు రిజర్వు యంత్రాలతో కలుపుకుని 373 వీవీ ప్యాడ్స్, 343 బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్స్‌ను జిల్లా కేంద్రం నుంచి ఇక్కడకు చేర్చటం జరిగిందన్నారు. వాటిని పలు రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు, పోలీస్‌ల సమక్షంలో భద్రపరచి, స్ట్రాంగ్‌రూంకు సీల్ వేసినట్లు చెప్పారు. ఎన్నికల సామగ్రి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డీఎస్పీ జీవీ కృష్ణారావుకు ఆర్ఓ సూచించారు. ఇతరులను ఈ పరిసరాల్లోకి అనుమతించొద్దని స్పష్టం చేశారు. పీఓ వెంట పాలకొండ, సీతంపేట సహాయ రిటర్నింగ్ అధికారులు పి.వరహాలు, ఉమామహేశ్వరరావు, సీఐ ఎం.చంద్రమౌళి ఉన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి



మూలిగూడలో ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

గుమ్మలక్ష్మీపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లుగా ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందించిందని.. ఇంతటి సంక్షేమాన్ని అందించిన ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి కోరారు. మండలంలోని చాపరాయిబిన్నిడి పంచాయతీ పరిధిలోని మూలిగూడ, కొండుకుప్ప, చాపరాయి బిన్నిడి, బాతుగుడబ గ్రామాల్లో, రాయగడ జమ్ము పంచాయతీ పరిధిలో పెంగవ, రాయగడజమ్ము, కుడ్డ, గొరడ గ్రామాల్లో, బాలేసు పంచాయతీ పరిధి రేగిడి, బయ్యాడ, గాంద్ర, బాలేసు గ్రామాల్లో ఎంపీపీ కుంబురుక దీనమయ్య, జెడ్పీటీసీ మండంగి రాధిక, తదితరులతో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్లదాడికి నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా.. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా.. మీ పిల్లల భవిష్యత్ బాగుండాలన్నా.. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తనుజరాణిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నిమ్మక లక్ష్మణరావు, ఎంపీటీసీలు మండంగి శ్రీలక్ష్మి, నిమ్మక ఉషారాణి, స్థానిక సర్పంచ్‌లు పి.అనిత, కె.కళావతి, మండంగి దివ్యభారతి, పార్టీ నాయకులు తోయక గోపాల్, నిమ్మక గోపాల్, సామల మాధవరావు, బోగపురపు నాగు, కృష్ణమూర్తి, టి.పాపారావు, హర్షవర్ధన్, ఎం.భీమయ్య, శ్రీను, రామకృష్ణ, బోటు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ

భామిని: మండలం బిల్లుమడకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గజపతినాయుడు(92) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఆదివారం బిల్లుమడ వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట సర్పంచ్ సిగడాన రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ సిగడాన రాజు, బోదెపు శ్రీనివాసరావు, కార్యకర్తలు ఉన్నారు.



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్, తదితరులు

సీఎం జగన్‌పై దాడి అమానుషం



జియ్యమ్మవలస: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విజయవాడలో శనివారం రాత్రి జరిగిన దాడి అమానుషమని, పిరికిపంద చర్య అని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. చినమేరంగిలోని తన నివాసంలో ఆదివారం మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు ఇటువంటి హేయమైన చర్యలకు పాల్పడుతున్నాయన్నారు. కుళ్లు, కుతంత్రాలతో చేసే రాజకీయాలకు మనుగడ ఉండదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సభలకు వస్తున్న జనాలను చూసి కూటమి నేతలకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఈ చర్యకు పాల్పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. దోషులను, వారిని ప్రేరేపించిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

గుమ్మలక్ష్మీపురం: ఓటమి భయంతోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రతిపక్షాలు దాడి చేయించాయని వైఎస్సార్‌సీపీ స్టేట్ యూత్ వింగ్ కమిటీ జాయింట్ సెక్రటరీ నిమ్మక గోపాల్ అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు.



పాలకొండ: నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ చేస్తున్న ఎమ్మెల్యే కళావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు



పాలకొండ: నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ మండల, పట్టణ నాయకులు



సీతంపేట: సీతంపేటలో నిసరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

దోషులను కఠినంగా శిక్షించాలి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం చేసిన దుండగులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే కళావతి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు, ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. సీఎం జగన్‌పై రాళ్లదాడిని నిరసిస్తూ పాలకొండ, కురుపాం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శనలు చేపట్టారు. జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేక ఓటమి భయంతో కూటమి నేతలే ఈ దాడికి ఒడిగట్టినట్లు ఆరోపించారు. ప్రజాస్వామ్య బద్ధంగా జగన్‌మోహన్ రెడ్డిని ఎదుర్కోలేక ఇటువంటి హేయమైన చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇటువంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల కమిషన్ తక్షణమే దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని, దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. - సాక్షి నెట్‌వర్క్



జియ్యమ్మవలస: పీటీమండలో నల్లబ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు, నాయకులు



భామిని: బిల్లుమడ కాలనీలో నిరసన తెలియజేస్తున్న మహిళలు, కార్యకర్తలు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాలకొండ రూరల్: పట్టణంలో యాలాం కూడలి వద్ద 11 కేవీ టౌన్ ఫీడర్-1లో విద్యుత్ లైన్ల నిర్వహణ పనులు సోమవారం చేపట్టనున్నట్లు ట్రాన్స్‌కో ఈఈ టీజీకే మూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు స్థానిక శ్రీనివాస, సీఎల్.నాయుడు, ఎంఎం.నగర్‌లతో పాటు చిన్న, పెద్ద కాపు వీధులు, దేవరపేట, కోమటిపేట, పెదకాపువీధి, వెంకమ్మపేట, శ్రీకాకుళం, సీతంపేట రహదారుల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనునట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.